
ఎత్తులకు.. పై ఎత్తులు

ఓటర్లకు నగదు పంపిణీలో కొత్త మార్గాలు

- ఒకరికి మించి మరొకరు ఎక్కువ పంపిణీ
- పనులు మాని ఇళ్లలో వేచి ఉంటున్న ఓటర్లు!



ఖమ్మంగాంధీచౌక్: ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఒకరికి మించి ఒకరు ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నారు. ఎన్నికలంటే రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రచారం చేయడమే కాక ఓట్లను కొల్లగొట్టడం కోసం విచ్చలవిడిగా నగదును కూడా పంపిణీ చేస్తున్నారు. గెలుపే లక్ష్యంగా నగదు పంపిణీతో ఓటర్లను కొనుగోలు చేసే ప్రక్రియ కొనసాగుతోంది. కొద్ది రోజులుగా విస్తృతంగా ప్రచారం చేస్తున్న అభ్యర్థులు, అనుచరులు పోలింగ్ సమయం సమీపించటంతో నగదు పంపిణీ అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారు. ఎన్నికలు అనగానే ఓటర్లు కూడా ఏ పార్టీ, ఏ అభ్యర్థి ఎంత నగదు ఇస్తారనే చర్చ చేస్తూనే ఉంటారు. ప్రస్తుత శాసన సభ ఎన్నికల్లో అసెంబ్లీ స్థానాన్ని బట్టి, అభ్యర్థులను బట్టి ఓటర్లకు నగదు పంపిణీ ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. రిజర్వ్‌డ్ స్థానాల్లో కన్నా జనరల్ స్థానాల్లో అభ్యర్థులు ఎక్కువ మొత్తంలో నగదు పంపిణీ చేస్తున్నారు. పలుచోట్ల రిజర్వ్‌డ్ స్థానాల్లో కూడా ఎక్కువ మొత్తంలో నగదును పంపిణీ చేస్తున్నారు.

ఒకరికి మించి ఒకరు..

ఓట్లను కొల్లగొట్టడం కోసం ఒకరికి మించి ఒకరు ఎక్కువగా నగదును పంపిణీ చేస్తున్నారు. ఓ అసెంబ్లీ స్థానంలో ఓ అభ్యర్థి ఓటుకు రూ. 2 వేలు ఇస్తే మరో అభ్యర్థి రూ. 3 వేలు ఇస్తున్నారు. మరో స్థానంలో రూ. 1,000లు ఇస్తే మరో ప్రత్యర్థి రూ.1,500లు ఇస్తున్నారు. తక్కువ నగదు ఇచ్చిన అభ్యర్థి నుంచి మరోసారి నగదు పంపిణీ జరుగుతుందనే ప్రచారం కూడా సాగుతోంది. కొందరు అభ్యర్థులు గెలుపు కోసం డబ్బును నీళ్ల ప్రాయంగా ఖర్చు చేస్తున్నారు. రాష్ట్రంలో పలు స్థానాల్లో కొందరు అభ్యర్థులు ఓటుకు రూ. 5 నుంచి 10 వేల వరకు నగదును పంపిణీ చేస్తున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. మన దగ్గర మాత్రం కొందరు అభ్యర్థులు ఓటుకు రూ. 5 వేల వరకు కూడా పంపిణీ చేసేందుకు వెనకాడటం లేదని సమాచారం.

పనులు మానేసి ఇళ్లలోనే..

ఎన్నికలు సమీపించటంతో నిత్యం వివిధ పనులకు వెళ్లే కార్మికులు, కూలీలు పనులు మానేసి ఇళ్లలోనే ఉంటున్నారు. ఏ పార్టీ, ఏ అభ్యర్థి అనుచరులు డబ్బులు పంపిణీ చేస్తారనే ఆరాలు తీస్తున్నారు. ఓటరు స్లిప్పులను దగ్గర పెట్టుకొని ఇళ్లముందు, కూడళ్లలో వేచి ఉంటున్నారు. నగదు పంపిణీదారులు వీధికి రాగానే వారి వెంటబడి ఇంట్లో ఉన్న ఓటర్ల సంఖ్య చెబుతూ స్లిప్పులను చూపిస్తున్నారు. పంపిణీదారులు ఓటరు స్లిప్పులను చూసి అందరు ఉన్నారా..? లేదా..? అని స్థానిక నాయకునితో తేల్చుకొని నగదును అందిస్తున్నారు. ఇదిలా ఉండగా.. నిత్యం నాయకుల వెంట ఉదయం రెండు నుంచి మూడు గంటలు, సాయంత్రం రెండు గంటలు ఎన్నికల ప్రచారంలో తిరిగితే రూ. 300ల వరకు కూలీ ఇస్తున్నారు. ఇక కొందరు ఉదయం నుంచి రాత్రి వరకు నాయకుల వెంటనే ఉంటే స్థాయిని బట్టి రూ.700ల నుంచి రూ. 1,000ల వరకు కూడా ఇస్తున్నారు. ఇక వారికి టిఫిన్, మద్యం, భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నారు.

అభివృద్ధి మీ కళ్ల ముందే ఉంది..

- ఈ ఎన్నికలు ఖమ్మం భవిష్యత్‌కు సంబంధించినవి
- బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ



ఖమ్మంమయూరిసెంటర్‌: మాట్లాడుతున్న పువ్వాడ



ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ, తదితరులు



శ్రీగుంటు మల్లేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న పువ్వాడ దంపతులు

ఖమ్మంమయూరిసెంటర్: పని చేయకుండా ప్రచారాలు చేసుకునే వ్యక్తిని గెలిపిస్తారా.. లేక కళ్ల ముందు కనిపించేలా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తనను తనను గెలిపిస్తారో ప్రజలు నిర్ణయించుకోవాలని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచించారు. ఈ ఎన్నికలు ఖమ్మం భవిష్యత్‌ను నిర్దేశిస్తాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. ఖమ్మం నగరంలోని పలు డివిజన్లలో రోడ్డు షో ద్వారా ప్రచారం చేసిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి చెందిన నియోజకవర్గం ఖమ్మం మాత్రమేనని తెలిపారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి 40 ఏళ్లుగా ప్రజలను ఏ రూపంలోనూ ఆదుకోలేదని చెప్పారు. ఎన్నికల సమన్వయ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ, కార్పొరేటర్లు కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ, తోట గోవిందమ్మ పాల్గొన్నారు. కాగా, గురుదక్షిణ ఫౌండేషన్ ప్రాంతం వద్ద ఈత మిత్రులు, బీఆర్ఎస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ మాట్లాడుతూ.. మున్నేరు పరివాహక ప్రాంతం ప్రజల కష్టాలను దూరం చేసేందుకు వాల్ నిర్మించనున్నామని తెలిపారు. వాకింగ్ ట్రాక్, పార్క్, ఓపెన్ జిమ్, బోటింగ్ సదుపాయం కల్పించి పర్యాటకంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. దొండపాటి శ్రీనివాస్, బోజెడ్ల ప్రభాకర్, సిరిపురపు బుజ్జి, దర్గయ్య, జానీ, చింతనిప్పు రవి, కొల్లు మాధవరావు, నేలపట్ల భవానీ ప్రసాద్, గంధం బాబు, కోదాటి గిరి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు అండగా ఉంటా..

ఖమ్మం మామిళ్లగూడెం: మైనార్టీలకు అండగా ఉంటానని పువ్వాడ అజయ్ కుమార్ బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ.తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. అలాగే, 56 డివిజన్‌లో బలుసు మురళీకృష్ణ ఆధ్వర్యాన సమ్మేళనంలో కూడా పువ్వాడ పాల్గొనగా చింతనిప్పు కృష్ణచైతన్య, పైడిపల్లి రోహిణి సత్యనారాయణ హాజరయ్యారు.

అభివృద్ధే నా లక్ష్యం

ఖమ్మంఅర్బన్/రఘునాథపాలెం/ఖమ్మంగాంధీచౌక్: గల్లీగల్లీ తిరిగి అభివృద్ధే లక్ష్యంగా పాటుపడ్డానని పువ్వాడ అజ య్‌కుమార్ తెలిపారు. ఖమ్మంలోని పలు డివిజన్లతో పాటు రఘునాథపాలెం మండలం పువ్వాడనగర్ ప్రచారాల్లో ఆయన మాట్లాడారు. మరోమారు తనను గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేస్తానని తెలిపారు. డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మి నాగేశ్వరరావుతో పాటు బీరెడ్డి నాగచంద్రారెడ్డి, వీరు నాయక్, కంపాటి లలితరవి, ప్రదీప్, వేంకటేశ్వరరావు పాల్గొన్నారు. కాగా, కార్తీక పౌర్ణమి సందర్భంగా పువ్వాడ అజయ్‌కుమార్ – వసంత లక్ష్మి దంపతులు వారి కోడలు అపర్ణతో కలిసి శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేశారు.

క్లుప్తంగా

జోరుగా ప్రచారం..

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మంలో ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని సీపీఎం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ కోరారు. సోమవారం ఖమ్మం నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ డివిజన్లలో శ్రీకాంత్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, మీర, వన్ టౌన్ కార్యదర్శి జబ్బార్, కార్యదర్శి డి.తిరుపతిరావు, మండల కార్యదర్శి యస్.నవీన్ రెడ్డి, త్రీటౌన్ కార్యదర్శి భూక్యా శ్రీను,టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, అర్బన్ కార్యదర్శి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ అభ్యర్థి..

ఖమ్మం రాపర్తినగర్: తనని గెలిపించాలని ఖమ్మం బీఎస్పీ అభ్యర్థి అయితగాని శ్రీనివాస్ గౌడ్ నగరంలో ప్రచారం నిర్వహించారు. నాయకులు కర్రి కృష్ణ, నాగేశ్వరరావు, నల్లగట్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలపరిచిన జనసేన అభ్యర్థి..

బీజేపీ బలపరిచిన జనసేన అభ్యర్థిగా ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేసిన తనని గెలిపించాలని మిరియాల రామకృష్ణ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నగరంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి గాజుగ్లాసు గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థించారు.

సీపీఐ(ఎంఎల్) నాయకులు..

రఘునాథపాలెం: కేసీఆర్‌ను ఈఎన్నికల్లో గద్దె దించాలని, తెలంగాణ ఓటర్లు విజ్ఞత ప్రదర్శించి ఓట్లు వేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆవుల మంగుతాయి, బాలు, నాగేశ్వరరావు, నరసయ్య, రామనాథం , మదర్ సాహెబ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

నగరంలో సినిమాలు

తిరుమల	మంగళవారం
వినోద	భగవంత కేసరి
సాయిరాం	సౌండ్ పార్టీ
ఆదిత్య	ఆదికేశవ
శ్రీనివాస	కోటబొమ్మాళి పీఎస్

- ఖమ్మం గాంధీచౌక్

గెలిపిస్తే రుణం తీర్చుకుంటా: కందాళ



ప్రచారంలో మాట్లాడుతున్న కందాళ ఉపేందర్‌రెడ్డి

ఖమ్మంరూరల్: అందరి కోరిక మేరకు రాబోయే కొద్దిరోజుల్లో ఎంవెంకటాయపాలెంను మండల కేంద్రంగా చేస్తానని, మరోసారి గెలిపించి ఆశీర్వదిస్తే సేవచేసి రుణం తీర్చుకుంటానని పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో కందాళ మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేసుకొని సేవ చేశానని, పాలేరు ప్రజల సంక్షేమమే తనకు ముఖ్యమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన వన్నీ తూచా తప్పకుండా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు. తనని లోకల్ కాదంటున్న వారు ఎక్కడి నుండి వచ్చింది ప్రజలకు తెలుసని, అభివృద్ధి ఎవరి వల్ల జరిగిందనేది ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా వందల కోట్లతో అభివృద్ధి పనులు చేశానన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో మట్టిరోడ్లు అనేవి కనబడకుండా సీసీ రోడ్లు వేయిస్తానన్నారు. ఎప్పుడో ఒక్కసారి మన ఊళ్లోకి వచ్చి వెళ్లే వాళ్లు కావాలా నిత్యం అందుబాటులో ఉంటూ పాలేరు ప్రజలే తన కుటుంబం అనుకున్న తాను కావాలో నిర్ణయించుకోవాలన్నారు. నాయకులు మట్టా బాబు, బి.వేణు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



ఖాసింను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న తుమ్మల



రాపర్తినగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

ఖమ్మంవన్‌టౌన్: బీఆర్ఎస్ నాయకుడు షేక్ ఖాసిం సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. నగరంలోని తుమ్మలగడ్డ మసీదు ప్రాంతంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్, చోటేబాబా తదితరులు పాల్గొన్నారు. కాగా, తుమ్మల నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ 58వ డివిజన్ రాపర్తినగర్‌లోలో పార్టీ నాయకుడు శెట్టి రంగారావు ఆధ్వర్యాన ప్రచారం చేశారు. నాయకులు తోటకూరి శివయ్య, బోడ వీరన్న, గుండపనేని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి..

ఖమ్మం మామిళ్లగూడెం/ఖమ్మం వన్‌టౌన్: కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మహారాష్ట్ర మాజీ హోంమంత్రి ఆరిఫ్ నసీం అన్నారు. ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హఫీజ్ జవ్వాద్ అహ్మద్, జావీద్ బోటేబాబా, అబ్దుల్‌ఘనీ, అసీఫ్‌అలీ ఖాస్మీ, ముఫ్తీ ముజామిల్, ఇక్రాయిల్, హఫీజ్ జమీల్ అహ్మద్, అబ్రార్, జైనుద్దీన్, అసన్‌ముస్తకిన్ పాల్గొన్నారు. ఇక కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్ మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక్కటేనని తెలిపారు. ముస్లిం సంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడగా, 18 ముస్లిం మైనార్టీ సంస్థలు, సంఘాల బాధ్యులు కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. జమియతే ఏ ఇస్లాం హింద్, జమియత్ ఏ అలేహేహదీస్, జమాత్, తబ్లిగి జమాత్ లాంటి 18 సంస్థల ప్రతినిధులతో పాటు డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర, కార్పొరేటర్లు రఫీదాబేగం, జాన్‌బీ, ఎండీ.ఖాదర్‌బాబా, మహ్మద్ ముస్తఫా, ఆశ్రిఫ్ పాల్గొన్నారు. కాగా, రైతురాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యమని కిసాన్ కాంగ్రెస్ నాయకుడు నల్లమల వెంకటేశ్వరరావు, శేఖర్‌గౌడ్, డేనియల్ అన్నారు. నగరంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన లేకపోవడంతో అనేక మంది రైతులు ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు నష్టపోయారని తెలిపారు.

ఉద్యమకారులను గుర్తించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని 1969 తొలి తెలంగాణ ఉద్యమకారుల జిల్లా సమితి కోరింది. సోమవా రం ఖమ్మంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి విద్యాసాగర్, ఉపాధ్యక్షుడు పొదిల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఉద్యమంలో కీలకంగా పనిచేసిన తమను బిఆర్ఎస్ ప్రభుత్వం సమస్యలపై ఎన్నిసార్లు వినతులు ఇచ్చి నప్పటికి పట్టించుకోలేదని ఆరోపించారు. ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావుకు వారి మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. ఈ సమావేశంలో చైర్మన్ రామారావు, ఉపాధ్యక్షుడు మారం రాజు, రాధాకృష్ణారావు, సహాయ కార్యదర్శి కల్వకుంట్ల హనుమంతరావు, సభ్యులు కొండా మనోహర్, మోహన్‌రావు, పసుపు లేటి కృష్ణమూర్తి, యూసుఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

ఖమ్మం మామిళ్లగూడెం: ఏరీస్ ఆగ్రోలిమిటెడ్ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం అన్నం సేవ ఫౌండేషన్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అన్నం శ్రీనివాసరావు, బాబురావు, అన్వర్‌పాషా, కోటేశ్వరావు , శ్రీనివాసరెడ్డి, రమేష్, వెంకన్న, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో ఉండే వారినే గెలిపించండి



నేలకొండపల్లి: మాట్లాడుతున్న తమ్మినేని



ఖమ్మంరూరల్: ప్రచారం చేస్తున్న నాయకులు

- పాలేరు సీపీఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం

ఖమ్మంరూరల్: నిత్యం ప్రజల్లో ఉండేవారినే గెలిపించాలని పాలేరు సీపీఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. సోమవారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాలేరులో పోటీచేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు బడా కాంట్రాక్టర్‌లని, వారు డబ్బు సంచులతో వస్తూ ఓటర్లను కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. పార్టీ పాలేరు డివిజన్ ఇన్‌చార్జ్ బండి రమేష్, మండల కార్యదర్శి సంద్ర ప్రసాద్, నాయకులు సుదర్శన్‌రెడ్డి, వెంకటరెడ్డి, మోహన్‌రావు, కృష్ణ, వెంకటేశ్వర్లు, బాబు, శ్రీను, నరేష్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: చట్టసభల్లో కమ్యూనిస్టులు ఉంటే పేదలకు మేలు జరుగుతుందని, పేదల భవిష్యత్ కోసం ఉద్యమించే సీపీఎంకు ఓటేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ప్రచారం నిర్వహించారు. నాయకులు బండి రమేష్, గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్యా కృష్ణ, మారుతి కొండలరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, ఎరదేసి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేని విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం..

ఖమ్మంరూరల్: పాలేరు సీపీఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో సీపీఎం నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. నాయకులు ప్రతాప్‌నేని వెంకటేశ్వర్లు, తమ్మినేని సంఘమిత్ర, వెంకట్రావు, లాల్‌బాబ్, తోట పెదవెంకటరెడ్డి, కుమ్మరి నాగమణి, వీరమ్మ, పుష్ప, సిహెచ్.మురళి, అనంతనేని వీరయ్య, పి.మోహన్‌రావు, ముత్తయ్య, చెరుకూరి వెంకటనర్సయ్య, పద్మ, శ్రీలత, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుషోకు తరలిన నాయకులు



ర్యాలీగా వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

కామేపల్లి: ఇల్లెందు కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య విజయాన్ని కాంక్షిస్తూ పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ఇల్లెందులో చేపట్టిన రోడ్‌షో కార్యక్రమానికి కామేపల్లి మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా మోటర్ సైకిల్ ర్యాలీగా తరలివెళ్లారు. వెళ్లిన వారిలో మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, ఏపూరి మహేందర్, నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, అప్పన పిచ్చయ్య, ఆరెం రవి, దేవండ్ల రామకృష్ణ, మహేష్, శ్రీను, లక్ష్మీనారాయణ, గబ్రూనాయక్ నాయకులు తదితరులు ఉన్నారు.

సమన్వయంతో హరిప్రియ గెలుపునకు కృషి చేయాలి

కామేపల్లి: బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ధనియాకుల హన్మంతరావు అన్నారు. సోమవారం కామేపల్లికి చెందిన ముత్తబోయిన రాంమూర్తి ఆధ్వర్యాన 30 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కపఇప ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ కార్యకర్త కష్టపడాలని, అందరూ సమన్వయంతో పని చేసి ఇల్లెందు అభ్యర్థి హరిప్రియ గెలుపునకు కృషి చేయాలన్నారు. ఆంతోటి అచ్చయ్య, అజ్మీరా రాజునాయక్, రాందాస్‌నాయక్, బస్సీలాల్, తాటిపల్లి నరసింహారావు, భూక్యా హేమ్లానాయక్, చందు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న హన్మంతరావు

కార్తీక శోభ..



ఖమ్మంగాంధీచౌక్: మహాశివుని అలంకరణ

కార్తీక పౌర్ణమి వేడుకలు సోమవారం కనుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జామున నుంచి భక్తులు శివాలయాలకు పోటెత్తారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాల్లో కార్తీక దీపాలు వెలిగించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



కూసుమంచి: ప్రత్యేక అలంకరణలో శివలింగం



పూజలు చేస్తున్న భక్తులు..



దీపాలు వెలిగిస్తున్న యువతులు..



గుంటుమల్లేశ్వరస్వామి ఆలయంలో కోలాహలం



కూసుమంచి: దీపాలు వెలిగిస్తున్న మహిళలు



తిరుమలాయపాలెం: సుబ్లేడులోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు



ఖమ్మంఅర్బన్: మధురానగర్ సాయి మందిరంలో..

'పొంగులేటి' విజయం కోరుతూ ప్రచారం

కూసుమంచి: పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం వైరాకు చెందిన కాంగ్రెస్ నాయకురాలు బానోత్ విజయాబాయి మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. న్యూడెమోక్రసీ పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకట్రామిరెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



కూసుమంచి: ప్రచారం నిర్వహిస్తున్న విజయాబాయి, నాయకులు



ఖమ్మంరూరల్: కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న పొంగులేటి ప్రసాద్‌రెడ్డి

నేలకొండపల్లి: పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు మండలంలోని పలు గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సొసైటీ చైర్మన్ గూడవల్లి రాంబ్రహ్మం, పార్టీ నాయకులు బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, కడియాల నరేష్, మార్తి కోటి, సుబ్బయ్య, మైశా శంకర్, రాంబాబు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: మండలంలోని వెంకటగిరి, ఇందిరమ్మ కాలనీ, తనగంపాడులకు చెందిన పలువురు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. క్యాంప్ కార్యాలయంలో పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఎస్‌కె.బాబుసాహెబ్, వత్తిని సాయికుమార్, వడిగే రవీందర్‌బాబు, బట్టు చలమయ్య, బండి సురేష్, ములకలపల్లి వెంకన్న, ప్రసంగి, వెంకటేశం, వీరబాబు తదితరులున్నారు.

తిరుమలాయపాలెం: మండలంలోని దమ్మాయిగూడెంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, వేముల ఉపేందర్ ఆధ్వర్యంలో ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాదరెడ్డి, రాయల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యురాలు రమిజానీ, కేసీఆర్ సేవాదళ్ మైనారిటీ సంఘం జిల్లా అధ్యక్షుడు షకీల్ పాషా, వీరెల్లి ఉపేందర్, తదితరులు ఉన్నారు.

ఆదేవిధంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని గోపాలపురం గ్రామంలో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ ఎంపీటీసీ పాపానాయక్, పత్తి నాగేశ్వరరావు, ఆశీర్వాదం ఉప సర్పంచ్ లాలయ్య, మోహన్, బత్తుల రమేష్ అజ్మీర మోహన్, నాగుల్ మీరా, బాలాజీ పాల్గొన్నారు.



తిరుమలాయపాలెం: గోపాలపురంలో ప్రచారం చేస్తున్న రాయల నాగేశ్వరరావు